
గుండెపోటుతో రాజుపేట హెడ్మాస్టర్ మతి

నవతెలంగాణ-మంగపేట

రాజుపేట జడ్పీహెచ్‌ఎస్‌లో ఎఫ్‌ఏసి హెడ్మాస్టర్‌గా పని చేస్తున్న హరి వర ప్రసాద్(53) ఆదివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రసాద్ పాలుతాగి పడుకున్న తరువాత ఎలాంటి కదలికలు లేకపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రసాద్ మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నిద్రలో గుండెపోటుకు గురై మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రసాద్ కు భార్య స్వప్న, ఇద్దరు పిల్లలు, తల్లిల ఉన్నారు. ప్రసాద్ మతదేహాన్ని పీఆర్టీయూ, యూటీఎఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.




నవతెలంగాణ

హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

1

సోమవారం 27 ఫిబ్రవరి 2023



బాధిత కుటుంబానికి సిఎన్ఆర్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన గట్టు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ చల్ల నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి చేయుతని చ్చారు. అధైర్య పడవద్దు బీఆర్ఎస అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు వేలేరుకు మంత్రి కేటీఆర్ రాక

- పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ నేడు(సోమవారం) హన్మకొండ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం వేలేరు మండలానికి రానున్నారు. ఇందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వగ్రామం వేలేరు మండలం సోడాషపల్లిలో రూ.40 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'పల్లా' అన్నీ తానై భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ పాల్గొనే బహిరంగసభను విజయవంతం చేయడానికి 'పల్లా'తోపాటు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్యలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంత్రి దయాకర్‌రావు ఇప్పటికే వేలేరులో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. వేలేరు మండలం సోడాషపల్లి గ్రామంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి ప్రసంగిస్తారు. సభ విజయవంతానికి భారీ జన సమీకరణకు బీఆర్ఎస్ శ్రేణులు కసరత్తు చేశాయి. మరోవైపు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్యలు పోటాపోటీగా బహిరంగసభ విజయవంతానికి భారీ జనాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేశారు.



సీఎం స్థాయి భద్రత

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు సీఎం స్థాయి భద్రత కల్పిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కేటీఆర్ ప్రతిపర్యటనకు సీఎం స్థాయి భద్రతను కల్పించడం చర్చనీయాంశంగా మారింది. రాజకీయాలే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ మంత్రి కేటీఆర్ కీలక భూమిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యేలు సైతం మంత్రి కేటీఆర్ పర్యటనలను తమ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో మంత్రి కేటీఆర్ ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తుండడం ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడానికేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

పెరుగుతున్న మంత్రి కేటీఆర్ పర్యటనలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్నారు. వివిధ నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మంత్రి కేటీఆర్ చేస్తుండడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల నర్సంపేట, భూపాలపల్లి నియోజకవర్గాల్లో మంత్రి కేటీఆర్ పర్యటించారు. తాజాగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సోమవారం పర్యటించనున్నారు. అంతక్రితం వరంగల్ నగరంలో పర్యటించిన విషయం విదితమే.



మంత్రి కేటీఆర్ పర్యటన ఇలా..

మధ్యాహ్నం 12.45 గంటలకు మంత్రి కేటీఆర్ బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో వేలేరు మండలం సోడాషపల్లికి బయలుదేరుతారు. 1.30 గంటలకు సోడాషపల్లి రైతు వేదిక వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.30 గంటల నుండి 2.00 గంటల వరకు మధ్యాహ్న భోజనం పూర్తి చేసుకొని 2.15 గంటలకు సోడాషపల్లి గ్రామంలో రూ.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 3.00 గంటలకు సోడాషపల్లి క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు మంత్రి కేటీఆర్ హెలికాప్టర్‌లో హైద్రాబాద్‌కు బయలుదేరుతారు.

బీసీలకు కేంద్ర ప్రభుత్వం అడగడుగునా అన్యాయం

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్
- పూలే, అంబేద్కర్‌లు చూపిన మార్గంలో ముందుకు పోవాలి
- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టకుండా అడగ అడుగున అన్యాయం చేస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్‌లో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా బైరి రవికష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో వెనుకబాటుకు మోడీ ప్రభుత్వమే కారణమని దుయ్యబట్టారు. 2018లో తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో నాటి కేంద్ర హెూం శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బీసీ గణన చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు. నేడు రెండోసారి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ జనగణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో రాణించేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో బీసీలు సంఘటితశక్తిగా ముందుకు సాగాలని సూచించారు. హనుమకొండ ముద్దుబిడ్డ బైరి రవికృష్ణ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం గర్వకారణమని వెల్లడించారు. రాబోయే కాలంలో అన్ని బిసి ఉప కులాలపై రవికృష్ణగౌడ్ ఆధ్వర్యంలో అధ్యయనం చేస్తామని చెప్పారు. నెల రోజుల్లో హనుమకొండ నగరంలో పూలే భవనానికి భూమి పూజ చేస్తామని ప్రకటించారు. సీఎం కేసీఆర్ కుల వృత్తులకు పూర్వవైభం చాటేందుకు పెద్దపీట వేస్తూ నగరంలో అనేక కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లందరూ ఏకమైనప్పుడే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించడానికి ముందుకు వస్తాయని చెప్పారు. జనాభాలో 60 శాతం ఉన్న బలమైన కులస్తులు రాజ్యాన్ని శాసించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్‌లో హైదరాబాదులో బీసీల జాతీయ ప్లీనరీ జరుపుతామని, బీసీల సమస్యల పై మేలో అమరావతి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపడతామని ప్రకటించారు. 60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ బీసీ ,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, బీసీ విద్యార్థి కేంద్ర సంఘం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుందారపు గణేష్ చారి ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, యాకయ్యా, సంపత్, మెహన్, జగదీశ్వర్ ప్రసాద్, ఆనందం, వివిధ జిల్లాలు, ఉమ్మడి జిల్లా ల నుండి అనేకమంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటాం

కాజీపేట : విశ్రాంత ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చీఫ్‌విప్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగులను ఆయన సొంత ఖర్చులతో యాదాద్రి దర్శన్ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేసి, జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగులకు కావాలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కేయూ రిటైర్డ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రిటైడ్, మరికొన్ని విభాగాలలో స్పందించిన రిటైర్డ్ ఉద్యోగులకు సొంత భవనాలు రీక్రియేషన్, యాక్టివిటీషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైల్వే విశ్రాంత ఉద్యోగులకు యాదాద్రి దర్శన్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించినట్టు, గతంలో కాళేశ్వర దర్శన్ పంపించినట్టు తెలంగాణ ప్రభుత్వ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టును పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు చూపించడం జరిగిందన్నారు. కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు దువ్వ కనకరాజు రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.





కుల సంఘాల అభివృద్ధికి కృషి

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో కుల సంఘాల అభివద్ధి పెరుగుతుందని, ముదిరాజులను ఆర్థికంగా రాజకీయంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధి కడిఎ కొండలో రూ. 50లక్షలతో నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరురి రమేష్‌తో కలిసి వారు హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. చేపలు లేక వెలవెలబోయిన కుంటలు, చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించి నేడు నీలి విప్లవం సష్టించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో కుంటుపడ్డ కులవత్తులకు చేయూతనిస్తూ బీసీలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారన్నారు. ప్రపంచ దేశాలకు కులవత్తి ద్వారా చేపలను ఎగుమతి చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి వాటిని అమ్ముకునేందుకు 75 శాతం సబ్సిడీపై వాహనాలను అందించి అండగా నిలిచారన్నారు. కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సాధినేని సుధాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర్లు, సెక్రటరీ పోలు సమ్మయ్య, సభ్యులు సాధినేని సూర్య నారాయణ, సాదినేని సురేందర్, జీర్ర అయిలయ్య, సాదినేని శ్రీనివాస్, నాయిని దశరథం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను కార్పొరేటర్లకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)లో 50 కుటుంబాలు చేరిక
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

నవతెలంగాణ-జఫర్‌గడ్

దేశ ఆర్థిక పరిపుష్టి సర్వతో ముఖాభివద్ధికి ఆయుపట్టుగా నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్న సీపీఐ(ఎం)కు ఆకర్షితులై జఫర్ గడ్, హిమత్‌నగర్, సాగరం గ్రామాల నుండి 50 కుటుంబాలు సీపీఐ(ఎం)లో రాష్ట్ర, జిల్లా, నాయకుల సమక్షంలో చేరారని, వారికి పార్టీ జెండాలు కప్పి ఆహ్వానించామన్నారు. దేశ సంపద, జనాభాకు చెందిన సంపద మొత్తం కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉందన్నారు. ఫలితంగా దేశంలో నానాటికి పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కమిటీ సిఫార్సులను అమలు చేసి వ్యవసాయానికి అండగా నిలవాల్సింది పోయి పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర చేసిందని తెలిపారు. మోడీ నుండి దేశాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, కర్షకులు పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను దారి మళ్లిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ పార్టీ అనుబంధ సంఘాలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఫాసిస్టు మతోన్మాద బీజేపీని నిలువరించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. హిందూ రాజ్య స్థాపన కోసం ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తులు హిందుత్వ ఏజెండాను వేగంగా అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు లేబర్ కోడ్ ను తెచ్చిందన్నారు. ఆదానీ అవినీతిపై విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ ఓటమితోనే బెటర్ ఇండియా సాధ్యమవుతుందన్నారు. ప్రజల సొత్తును లూటీచేసిన ఆదానిల ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తక్షణం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ బిజెపి విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఎర్రజెండా వామపక్షాలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని పౌర హక్కులను మైనార్టీ ప్రజల హక్కులను కాపాడగలవని అన్నారు. ఇందుకు ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, జిల్లా నాయకులు ఎండి షబానా, మండల నాయకులు గుండెబోయిన రాజు, కాట సుధాకర్, యతం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





గెలుపోటములు సహజం

- ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

క్రీడాకారులకు క్రీడలల్లో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ యువతలో దాగిఉన్న క్రికెట్ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. క్రీడాకారుల మధ్య ఆరోగ్యవంతమైన,స్నేహపూర్వకమైన పోటీ ఉండాలే తప్ప, విద్వేషపూరితమైన పోటీ ఉండకూడదని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యతకు దోహ దపడతాయన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిం చేందుకు గ్రామీణ క్రీడాకారులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. క్రీడాకారులు ఎవరు కూడా అధైర్య పడకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మకవితారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేదా లాల్ మొహమ్మద్, ఎంపీటీసీ బొడ్డు శోభ సోమయ్య, చాడ కుమార్, సర్పంచ్ అన్నమ్మ, నాయకులు బొడ్డు ప్రభుదాస్, కోలిపాక రమేష్, పొడి శెట్టి వెంకట్రత్నం,బొడ్డు ప్రతాప్, నమిండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- బొగ్గు బ్లాక్‌లన్నింటిని సింగరేణికి అప్పగించాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ - శాయంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్కో, ఆర్టీసీ, సింగరేణి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్వం చేయడానికి కుట్రలు పన్నుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. మండలంలోని గోవిందాపూర్, పెద్దకోడపాక, కొప్పుల, ప్రగతిసింగారం, పత్తిపాక, హుస్సేన్ పల్లి, సూరంపేట గ్రామాలలో 2 కోట్ల 20 లక్షలతో హై లెవెల్ వంతెన నిర్మాణ పనులు, కోటి 80 లక్షలతో ఎన్నారైజిస్ నిధులతో అంతర్గత రోడ్లు, జీపి భవన శంకుస్థాపన, సబ్ సెంటర్, అంగన్వాడి కేంద్రం భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివద్ధి జరిగిందని, ప్రతి గ్రామంలో పల్లె ప్రకతి వనం, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటిక, గ్రామ నర్సరీ ఏర్పాట్లతో ఆహ్లాద వాతావరణం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు ఎంపిక చేయగా తెలంగాణ రాష్ట్రం నుండే మొదటి 20 స్థానాలలో గ్రామాలు, మున్సిపాలిటీలు ఎంపిక అయ్యాయని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని కొనియాడారు. ఈనెల 23న భూపాలపల్లి లో జరిగిన బహిరంగ సభలో టిఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం కనిపించడంతో, ప్రతిపక్షాలు అర్థరహితమైన ఆరోపణలు చేస్తున్నాయని, తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భారత దేశంలో కూడా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. దేశ రాజకీయాలను కెసిఆర్ ప్రభావితం చేస్తున్నారని, బిఆర్ఎస్ నిర్మాణాత్మక రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల నుండి వస్తున్న ఆదరణను ఓర్వలేకనే టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నాడని, పగటి కలలు కనే వారికి రాబోయే రోజుల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు. సింగరేణి భవితవ్యం బాగుండాలంటే తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వాలన్నది బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ అభిమతమని అన్నారు. కార్నర్ సమావేశంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కెసిఆర్ పై అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బ్రతికించుకోవడానికి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. కేంద్రము సింగరేణి బ్లాకులను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు ధారాధత్వం చేయడానికి కుట్ర పన్నుతోందని, ఇప్పటికే మూడు బ్లాకులను ఓపెన్ యాక్షన్ చేయడంతో, రెండు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల్లోకి వెళ్లిందని అన్నారు. ఎమ్మెల్యే రాజేందర్ పార్టీ అధినాయకత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేసి బొగ్గు బ్లాకులన్నింటిని సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచులు అబ్బు ప్రకాష్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, బైరి శ్రీనివాస్, పోతు సుమలత రమణారెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఆకుతోట రాజేష్, బొల్లెడ్ల రజిత రఘుపతి రెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మతోన్మాదం, ఆర్థిక దోపిడే బీజేపీ లక్ష్యం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

కేంద్ర ప్రభుత్వం దేశంలో మతోన్మాదం, ఆర్థిక దోపిడీ లక్ష్యంగా పరిపాలన సాగిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి విమర్శించారు. ఆదివారం వాజేడు మండలంలో పార్టీ ములుగు జిల్లా విస్తత స్థాయి సమా వేశంలో ఆయన పాల్గొని మాటాడ్లారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంతో ప్రజలను విభజిస్తూ దేశవ్యాప్తంగా అల్లర్లు సష్టిస్తూ రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులన్నీ కారు చౌకగా ఆదానికి అమ్మి ఆర్థిక దోపిడీకి పాల్పడుతోందన్నారు. ఒకపక్క దేశంలోనే మైనార్టీలు, ముస్లింలపై దాడులకు ఉసిగొల్పుతోందన్నారు. గో రక్ష పేరుతో దళితులను, ప్రశ్నించే ప్రజాస్వామ్య వాదులను, జర్నలిస్టుల హత్యలకు పాల్పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు పనిచే స్తున్నాయని తెలిపారు. ఇక దేశంలో బీజేపీ పాలనకు అంతం తప్పదని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తుందని చెప్పారు. ప్రజా చైతన్య యాత్ర ద్వారా తెలంగాణ ప్రజలను బీజేపీ మోసాల నుండి చైతన్యవంతలను చేసి బీజేపీకి స్థానం లేకుండా చేయడమే ఎర్రజెండా పార్టీల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బైరెడ్డి సాంబశివ, దబ్బకట్ల లక్ష్మయ్య, రాజేందర్, వంకా రాములు, మండల కార్యదర్శులు కొప్పుల రఘుపతి, కుమ్మరి శ్రీను, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- శాసనమండలి ఉప సభాపతి బండా ప్రకాష్
- గ్రామాల్లో మహిళ భవన నిర్మాణానికి కృషి
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ - నడికూడ

దేశానికే ఆదర్శంగా బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచాయని శాసనమండలి ఉప సభాపతి బండా ప్రకాష్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామంలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.60 లక్షలతో సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో మహిళ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన అలాగే రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనాన్ని ప్రారభించారు. మొదటగా గ్రామానికి వచ్చిన శాసనమండలి ఉప సభాపతికి, ఎమ్మెల్యే ధర్మారెడ్డికి గ్రామస్థులు మంగళ హారతులతో, డప్పు చప్పుళ్ళతో ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. వాగు వద్దనుండి సభా స్థలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందాయని. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. నియోజకర్గంలో అన్ని గ్రామాలలో మహిళ భవనాల నిర్మాణానికి కషి చేస్తామన్నారు. ఒక్క కంఠాత్మకూరు గ్రామంలో రూ.2కోట్లకు పైగా నిధులతో అభివద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. గ్రామస్థుల చిరకాల కోరికైన బ్రిడ్జి నిర్మాణంకి రూ.7కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభం చేసుకోబోతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమానికి సిఎం కేసీఆర్ కషిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివద్ధికి ప్రభుత్వం ఎన్ని నిధులైన కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ రూ.1కోటితో పలు అభివద్ధి పనులకు శంఖుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. వేల కోట్ల రూపాయల వెచ్చించి రాష్ట్రాభివద్ధికి సిఎం కేసీఆర్ కషిచేస్తున్నారని, వారికి మద్దతుగా అందరూ నిలవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఎంపీపీ మచ్చా అనసూర్య రవీందర్, జడ్పీటీసీ సుమలత కరుణాకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ లింగ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, పిఎసిఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, సర్పంచ్ దొగ్గల నరేష్, ఎంపీటీసీ లావణ్య రాజు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సుధాటి వెంకన్న, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



అందరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్ధు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్దు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మొట్ట మొదటి సారిగా జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు డిస్ట్రిక్ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లోజు దిలీప్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా తైక్వాండో చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించి మాట్లా డారు. మహిళల రక్షణకు ప్రతి ఒక్క మహిళ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. అనంతరం జిల్లా తైక్వాండో చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్ అనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. మొట్టమొదటిసారి భూపా లపల్లి జిల్లాలో జిల్లాస్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి సహకారంతో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యత పొందేలా అవకాశం కల్పిస్తామన్నారు. అనంతరం క్రీడాకారులు పలు విన్యాసాలు చేశారు. సుమారు వందమంది క్రీడాకారులు తైక్వాండో పోటీలలో పాల్గొన్నారు. థాయ్ కాండో పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, శీల్డులు, మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో వైస్ చైర్మన్ ఇళ్ల ఆదినారాయణ, జనరల్ సెక్రెటరీ కొమ్ముల శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ పొలవేని మహేందర్, జిల్లా టెక్నికల్ రిఫరీలు తిరుపతి, రాం బాబు, రజినీ కాంత్, రాగిణి ప్రియ, వెంకటేష్, దేవేందర్, మోహన్, శ్రీపాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ యాత్రను జయప్రదం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గణపురం

ఈనెల 28న భూపాలపల్లిలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టబోయే హాథ్ సే హాథ్ జోడో యాత్రలో వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ అధ్యక్షతన జోడో యాత్ర సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 28న భూపాలపల్లి పట్టణానికి రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా రానున్నారని తెలిపారు. సోమవారం రాత్రి కాసింపల్లిలో బస చేసి, మంగళవారం యాత్ర కాసింపల్లి నుండి యాత్ర ప్రారంభించి, సెగ్గంపల్లి, జంగేడు, రాంనగర్, ఎల్.బి నగర్, లక్ష్మీనగర్, రాజీవ్ గాంధీ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంటుందని, అక్కడ సాయంత్రం జరిగే పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో రేవంత్ రెడ్డి మాట్లాడనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కో ఆప్షన్ సభ్యులు యండి చోటేమియా, ఎంపీటీసీ కాలియా సాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, గణపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మాదం మమత శంకర్, ఓదెల విజయ అశోక్ రెడ్డి, గుర్రం సదానందం, దూడపాక దుర్గయ్య, పోశాల మహేష్, లతో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని లోక్యతండా గ్రామ బీఆర్ఎస్ నాయకులు మురావత్ రాజు నాయకత్వంలో శ్రీ గట్టుమల్లన్నగుడి ఉత్సవ కమిటీ చైర్మన్ పేరబోయిన రవియాదవ్ ఆధ్వర్యంలో 20మంది లోక్యతండా గ్రామస్తులు రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. అనంతరం పల్లాను మర్యా దపూర్వకంగా ఆయన నివాసంలో కలిసారు. పార్టీలో చేరిన వారిలో మురావత్ అఖిల్, నరేందర్, రాములు, రవి,నగేశ్, నవీన్, రాము, రామన్న, భుక్యా సంతోశ్, కృష్ణ , అజ్మీరా రాజ్ కుమార్, సురేష్, విజేందర్, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ

2 జయశంకర్-భూపలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 27 ఫిబ్రవరి 2023



బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ అధ్యర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వేసవి ప్రత్యేక చలివేంద్రంను సర్పంచ్ శ్రీపతి బాపు ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. చలివేంద్రంలో నీరందించే సేవలో సీనియర్ సిటీజన్స్ పన్నాల కిషన్, ఆరుట్ల వెంకటేశ్వరచారి, విశ్రాంత ఉద్యో గులు, టీచర్ అంకమ్మ భాగస్వాములయ్యారు. బీఆర్ఎస్ టౌన్ ప్రసి డెంట్ కూరతోట రాకేశ్, మంథని,భూపాలపల్లి ఆర్టీసీ డిపో కంట్రోలర్లు, ఆటో యూనియన్ నాయకులు, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ట్రస్ట్ సభ్యునికి ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని నూతన గ్రంథాలయానికి హైదరాబాద్ కు చెందిన బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ముక్క శ్రీనివాస్ పుస్తకాలు, బీరువాలు, టేబుల్, ఫ్యాన్లు 50వేల విలువగల వస్తువులను బహుకరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ఆదివారం నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి రమేష్ దంపతులకు కుమారుడు శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థ తరపున గ్రంథాలయానికి పుస్తకాలు, ఫర్నిచర్ విరాళంగా అందించారని తెలిపారు. దీంతో గండ్ర దంపతులు స్వచ్ఛంద సంస్థ ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌ను అభినందించి సత్కరించారు. దాతలు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు.



నడుము పడిపోయిన బాలునికి చేయూత

- ఎన్నారై ఉద్యోగులు రూ.40వేలు,
- అంగన్‌వాడీ టీచర్ రూ.10వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీ లో నివాసముంటున్న మహమ్మద్ అనీఫ్ (18) ఐదు సంవత్సరాల క్రితం కోతుల దాడిలో ప్రమాదానికి గురి కాగా నడుముకు బలంగా దెబ్బ తగలడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఒక అంగన్వాడీ టీచర్ బాబు పరిస్థితిని తన చరవాణి లో వీడియో తీసి జిల్లా ఇంచార్జి బాలల సంరక్షణ అధికారి కి పంపారు. సదరు వీడియోను ఆస్ట్రేలియాలో ఉంటున్న కొందరు యువకులకు సామాజిక మాధ్యమం ద్వారా పంపించారు. స్పందించిన ఎన్నారై ఉద్యోగులు బాలునికి నలభై వేల రూపాయలను వైద్య ఖర్చుల కోసం పంపించారు. అలాగే అంగన్వాడీ టీచర్ తన వంతుగా రూ.10వేలు ఆర్థికసాయాన్ని ప్రకటించింది. మొత్తం రూ.50వేలు జిల్లా సంక్షేమాధికారి శామ్యూల్ చేతుల మీదుగా అనీఫ్ కు ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ బాలుడు మాములు మనిషిగా నడవాలంటే మరో రూ.2లక్షల వరకు ఖర్చవుతుందని, దాతలు సహాయం చేస్తే బాలునికి పునర్జన్మను ప్రసాదించిన వారవుతారని అన్నారు. బాలుని సహాయం చేసిన ఎన్నారైలలో బూరుగు యశ్వంత్ రెడ్డి, సౌరభ్, నాగరాజు, జీవన్ తేజ, రాంషా, విజయ్, అరవింద్, ఆదిత్య, ప్రశాంత్, నరసింహ, శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ అరుణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, ఎల్పీపీఓ మొహి నొద్దీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.



'ఉద్యమకారుల జోలికొస్తే సహించేది లేదు'

నవతెలంగాణ-టేకుమట్ల

స్వరాష్ట్ర ఏర్పాటుకు పాటుబడిన ఉద్యమకారుల జోలికి వస్తే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్జెక్టు లేనివాళ్లు, అవగాహన లేనివాళ్లు విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. ఉద్యమ పార్టీలో ఆది నుంచి క్రమశిక్షణతో పని చేస్తున్న నాయకులను అవకాశం కోసం పార్టీలో చేరిన కొందరు నాయకులు అవివేకులైన యువకులను ప్రోత్సహిస్తూ నిస్వార్థ నాయకులమైన తమపై నిరాదరణ నిందలు వేయించడం సిగ్గుచేటు అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమం చేసి జైలుకు వెళ్లిన ఉద్యమ నాయకుడైన మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి వెంట ఉంటూ టేకుమట్ల మండలాన్ని ఏర్పాటు చేయడంతోపాటు మండలంలోని గ్రామాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించినట్టు చెప్పారు. మారుమూల గ్రామమైన టేకుమట్ల మండలంగా ఏర్పడి అభివృద్ధి చెందింది అంటే అది సిరికొండ మధుసూదనాచారి ఘనత అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇచ్చినా కెసిఆర్ ఆదేశాను సారం పార్టీ గెలుపు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల రమేష్, లంకల రాజిరెడ్డి, ఎండి కమరుద్దీన్, వంగ కుమారస్వామి, గంధం కష్ణయ్య, రాజు రెడ్డి, సలీం, దొడ్డ కోటి, అభిరాజు, బందెల రాజేందర్,హరి ఓం, అరుణ్ కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



'ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాడుతాం'

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాడతుందని టీఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి బోడ రాములు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచినా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ ఏబి సిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రాన్నిఅందజేశారు. నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం పాటు పడతానన్నారు. ఈ సమావేశంలో బండారి రాజు, పంగ కిషన్, రాజు,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్వారీలో ఉపాధి కల్పించాలని గిరిజనుల ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఇసుక క్వారీలో తాడుకట్టు,లారీలలో ఇసుక నేర్పుడు తదితర పనుల్లో తమకు ఉపాధి కల్పించాలని మల్లారం గ్రామపరిధిలోని రావులపల్లిలో ఆదివారం ప్రధాన రహదారిపై నాయకపోడు, ఆదివాసీ గిరిజనులు 50మంది ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు మల్లారం గ్రామంలో రెండు ఇసుక క్వారీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకటి మల్లారం, మరొక్కటి రావుల పల్లి గ్రామస్తులకు ఇచ్చి నిర్వాహకులు ఉపాది కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో మల్లారం గ్రామస్తులు తమకు సహకరించకుండా తాము అమాయక గిరిజనులమని చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు క్వారీలో ఒక క్వారీని తమను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇసుక క్వారీలు నిర్వహించడంతో రాత్రి,పగలు లారీల చప్పుడు,దుమ్ము, దూలితో తాము ఇబ్బందులకు గురువుతున్నట్లు వాపోయారు. ఇప్పటికైనా తమ ఊరికి వేరుగా ఒక క్వారీ కేటాయించి ఉపాధి చూపాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా నాయకుడు సత్తన్నపై ఆరోపణలు తగవు

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని కాం గ్రెస్ నాయకులు విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణరావుపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. గండ్ర సత్యనారాయణ రావు సర్పంచిగా జడ్పీటిసిగా గెలిచినప్పటి నుండి ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. అలాంటి నాయకుడిపై లేనిపోని నిందలు మోపుతూ బీఆర్ ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. భూపాలపల్లి నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. భూపాలపల్లిలో 30 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో తిరుగుతూ ప్రజల కోసం పనిచేస్తూ ప్రజాభిమానాలు పొందుతూ కొన్ని వేల మందికి అండగ ఉన్నారన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో పాటు అనుచరులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ భూకబ్జాలు చేస్తుంది నిజం కాదా అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి నాలుగు కోట్లు ఖర్చుపెట్టి మంత్రి తారక రామారావును ఆహ్వానించినంత మాత్రాన మీపై మంచి అభిప్రాయం ప్రజలకు లేదని తెలిపారు. ఒక మహిళ ఇద్దరు పిల్లల్ని పట్టుకొని వచ్చి సర్వే నబర్ 207, 208 లోని మా భూమి కబ్జాకు గురిచేసి బెదిరించి భూమి లాక్కుంటున్నాడని చెప్పి ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు రాబోయే రోజులలో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎవరికిస్తున్నారు? మీ నాయకులకు మీ కార్యకర్తలకు మీ లీడర్లకే తప్ప ఏ ఒక్క ఊరిలో ఒక నిరుపేద కుటుంబానికి ఇచ్చినట్టు దాఖలు లేవని ఆరోపించారు వీటిపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని,టైం డేటు ప్రకటించి బహిరంగ చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, ఉడత మహేందర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేష్
- సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి



ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు సాధించబడతాయని ఏఐటియుసి బ్రాంచ్ కార్య దర్శి మోట పలుకుల రమేష్ అన్నారు . ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమ రయ్య భవన్‌లో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ మహాసభ కుడుదుల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మోట పలుకుల రమేష్. క్యాతరాజు సతీష్ పాల్గొని మాట్లాడారు. కార్మిక వర్గం కోసం కార్మికులందరినీ ఐక్యం చేసి ఐక్య ఉద్యమాల ధార కార్మిక హక్కులు సాధించుకునే దిశగా కార్మికు లందరూ సంఘాలు నిర్మించుకొని పోరాటాలు నిర్వహించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎర్రజెండా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మార్చి 5వ తేదీన సింగరేణి వ్యాపితంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులందరూ భూపాలపల్లి లో జరిగే రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన బ్రాంచి కమిటీ ఎన్నుకున్నారు. బ్రాంచి గౌరవ అధ్యక్షు లుగా గంగ సారపు శ్రీనివాస్, అధ్యక్షులుగా సెగ్గం ర రాజేష్,బ్రాంచ్ కార్యదర్శిగా కుడుదుల వెంకటేష్, బ్రాంచి సహాయ కార్యదర్శిలుగా భార్గవ్, కె. శంకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కె రమేష్, వెంకటలక్ష్మికోశాధికారిగా ప్రేమ్ సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బి రవి, శారద, కె మల్లేష్, రవికుమార్,భాస్కర్ దేవేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వనిత, అనూష, స్వరూప, రాజేందర్,కుమార్ మల్లేష్, భార్గవ్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి : ఫాదర్ కే జోసఫ్

నవతెలంగాణ-ధర్మసాగర్



మహనీయులను స్మరించుకోవాలని సెయింట్ అంతోనీ విచారణ ఫాదర్ కే జోసెఫ్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ ఆంటోని చర్చి ఆవరణంలో అభ్యుదయ ఆర్ట్ అకాడమీ హైదరాబాద్ వారిచే, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను సంగం శరణం గచ్ఛామి అనే దృశ్య రూపక నాటిక ప్రదర్శనను ప్రజా సంఘాల వేదిక వేల్పుల రవి, ఇసంపల్లి రమేష్, బొల్లం సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. నేడు భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలని కొందరు అభిప్రాయాలు పడుతున్నారని, అలా జరిగితే బడుగు బలహీన వర్గాలకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం జగ్గారాజు మాట్లాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆర్థిక, సామాజిక న్యాయం, బహుజనుల రాజ్యాధికారం కోసం అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని అన్నారు, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో భారతరాజ్యాంగాన్ని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ బొడ్డు వసంత కుమార్, పాస్టర్ గంగారపు కమలాకర్, బొడ్డు ప్రభుదాస్,గుర్రపు రాజేంద్రప్రసాద్,గంటే సదయ్య, శ్రీరాముల విజయ్,సంఘ పెద్దలు మాచర్ల ప్రవీణ్,బొడ్డు సురేందర్,నక్క ప్రవీణ్ ,జర్నలిస్టుల సంఘం నేతలు పొడిశెట్టి కరుణాకర్,రాఘవులు, జై భీమ్ ఫౌండేషన్ సంఘం సభ్యులు, రోజా,సంధ్య, ఉద్యోగులు, విద్యార్థులు, సామాజిక సంఘాలు, అభ్యుదయ వాదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కాకతీయ ఖని టిప్పర్ అసోసియేషన్ బాడీ ఎన్నిక

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాకతీయ ఖని టిప్పర్ అసోసియేషన్ నూతన బాడీ ఎన్నిక ఏకగ్రీవంగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఇందులో అధ్యక్షులుగా పుట్ట రవీందర్, ఉపాధ్యక్షులుగా రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా సబ్బని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బొడ్డు కుమార్, కోశాధికారిగా వడ్లకొండ మధునయ్య, కమిటీ సభ్యులుగా బొమ్మన తిరుపతి, సబ్బని నారాయణ, మేడుదుల రాజేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమం లో టిప్పర్ మాజీ అధ్యక్షుడు శ్రీరాములు, గంపల రాములు, రొడ్డ రవీందర్, తుమ్మేటి రాం రెడ్డి, సబ్బాని నారాయణ, గొడిసెల కిష్టయ్య, కుప్పల ప్రభాకర్, ముత్తిరెడ్డి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ దంపతుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ దంపతులు ఆదివారం మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు, దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి విశిష్టత చింతామణి సెలయేరు ప్రత్యేకతలను వివరించి తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, ఈశ్వరచంద్ రామానుజ, వెంకట నారాయణ శర్మ ఆలయ మాజీ చైర్మన్ పురుషోత్తం, కుంచనపెల్లి అశోక్ సిబ్బంది పాల్గొన్నారు



కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఉమ్మడి మండలం దమ్మూరు గ్రామంలో ఆదివారం ఎస్సై పీఎస్ భవాని సేన్, ఆర్ఎస్ఐ అజాహార్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ఆదవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు గ్రామంలోకి వచ్చినా, కనిపించినా తమకు తెలియజేయాలని చెప్పారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మల్లన్న జాతరలో జన సందోహం

నవతెలంగాణ - ఐనవోలు

మండల కేంద్రంలో ఆదివారం మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిరకిటలాడింది. స్వామి దర్శనం కోసం రాష్ట్ర నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం జన సందోహంగా మారింది. కోర మీసాల స్వామికి పట్నాలు వేసి, బోనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు కథలు, డోలు సప్పులు, శివసత్తుల పూనకాలు, మహిళల కోలాట విన్యాసాలతో ఆలయంలో సందడి నెలకొంది.



క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని గంగారం గంగారం గ్రామానికి చెందిన తోటపల్లి ప్రవీణ్ రెడ్డి మరణించగా వారి జ్ఞాపకార్థం ప్రవీణ్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి, తమ్ముడు ప్రశాంత్ రెడ్డి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు ఆదివారంయ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తేప్పల దేవేందర్‌రెడ్డి, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కాంగ్రెస్ నాయకులు చీర్ల తిరుపతిరెడ్డి, నరేష్, ఓదెలు, ఎం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పలుగుల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనిపలుగుల గ్రామంలో ఆదివారం ప్రజా సంఘాల దళిత సంఘాల బీసీ సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వడ్లకొండ సమ్మయ్యఉపాధ్యక్షులుగానిట్టూరు శంకర్, పూతల శ్యామ్, గౌరవాధ్యక్షులుగామంద సమ్మయ్య, బానేస ప్రధాన కార్యదర్శిగా నిట్టూరు సంతోష్ సహ కార్యద్శిగా రమేష్, కోశాధికారిగా మంద సురేష్ కార్యదర్శిగా రాజబాబుతోపాటు మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



పనునలను సహకార బ్యాంకు చైర్మన్ పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడపల్లి గ్రామంలో సర్పంచ్ కుమ్మరి మల్లయ్య ఆధ్వర్యంలో శరవేగంగా కొనసాగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పనులను వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగ్రామైన కుదురుపల్లికి గతంలో సర్పంచ్ గా పనిచేశాడు. అదే గ్రామ పంచాయతీలో కొనసాగిన ఎడపల్లి,కుదురుపల్లి గ్రామాల ప్రజలపై తమకు ప్రత్యేకమైన అభిమానం ఉందని,రెండు గ్రామాల ప్రజలు రెండు కండ్ల లాంటివారని అన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీకి తనవంతుగా రూ.15వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు వేమునూరి జక్కయ్య,మోతె సమ్మయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి రూ.10116 విరాళం

నవతెలంగాణ-గోవిందరావుపేట

పస్రా గ్రామం రాంపూర్ శివారులో గౌడ్ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ఖర్చుల నిమిత్తం భూక్య సుమలత సకనాయక్ దంపతులు ఆదివారం రూ.10116 విరాళంగా అందజేయడం జరిగింది. అనంతరం గౌడ్ సంఘం అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్, గౌడ సంఘం సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పస్రా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్,బుర్ర వేణు గౌడ్,జక్కు రవిగౌడ్,దోనికల మల్లికార్జున్‌గౌడ్, కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, బూర సురేందర్,బొమ్మగాని జగగీస్ గౌడ్, మెరుగు సత్యనారాయణ, జక్కు రణదీప్, బుర్ర శ్రీను, జక్కు రాజమౌళి, జక్కు భిక్షపతి, పూజారి నర్సయ్య, సూరయ్య, రాజమోలీ, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు రోజులు దగ్గర పడ్డాయి : వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు గణపురం మండలంలో అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఆ అరాచకాలను గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు మచ్చలేని నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్, మాధం సుధాకర్, ఓద్దుల అశోక్ రెడ్డి, పోశాల మహేష్, కుమార్‌యాదవ్, జోడు ప్రదీప్, నేరెళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



కుమారస్వామి మరణం పార్టీకి తీరని లోటు

- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంనాయక్

నవ తెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి మృతి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కుమారస్వామి సంతాప సభా కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. ముందుగా కుమారస్వామి చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో, ములుగు జిల్లా సాధనలో తన వంతు పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా మారి, సీతక్క గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కుమారస్వామి మరణం బాధాకరం అని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఈ నెల 23న మరణించడం దురదృష్టకరమని అన్నారు. కుమారస్వామి ఆలోచనలు, ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, చంద్రశేఖర్, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, వేణు, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల సమర్పణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గుట్ట సమీపంలో లింగాల మల్లికార్జున స్వామి బోనాల జాతర సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు పట్నాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి వార్డ్ నెంబర్ సింగిరెడ్డి రజిత రమేష్ రెడ్డి, కాళేశ్వరం ముక్తేశ్వర టెంపుల్ డైరెక్టర్ కుంభం పద్మ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వికలాంగురాలు పెళ్ళికి యువనేత సహాయం

నవతెలంగాణ-జనగామ డెస్క్



రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి ఎల్లమ్మ-మల్లారెడ్డి కూతురు వికలాంగురాలు స్వరూప వివాహం రాజు రెడ్డితో మార్చి ఒకటవ తేదీన ఉండగా యువనేత లింగాల ఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఔదార్యం చాటి పుస్తె, మెట్టెలు పెళ్లి కూతురు స్వరూపకి ఆదివారం అందజేశారు. వారితో పాటుగా నియోజకవర్గ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, నేల పోగుల సర్పంచ్ దూసరి గణపతి, ఎంపీటీసీ తీగల సిద్దు, నాయకులు బోయినీ రాజు, కాటం కుమార్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, బుషిగంపల ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, వడిగం ఆంజనేయులు, మబ్బు కరుణాకర్, గట్టగల్ల శ్రీహరి, గాదెపక విష్ణు, ఆశిష్ బబ్లూ ఉన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కుతుండగా జారిపడి మరణించిన గీత కార్మికుని కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ ఆదివారం రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశారు. జనగామ మండలం షామీర్‌పేట గ్రామానికి చెందిన మోడెపు రాజు తాటి చెట్టుపై నుండి పడి మరణించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షులు మేకపోతుల అంజనేయులు, ఉపాధ్యక్షులు భైరగోని శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, దూడల రాజసంపత్, మాజీ సర్పంచ్ బనుక బిక్షపతి, మాజీ ఎంపిటిసి పత్తి కిష్టయ్య, నాయకులు డేనియల్, సుదగాని సంజు, మార్క ఉపేందర్, జంపన్న, వీరయ్య, సత్యనారాయణ, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఉదయం 68 మంది, సాయంత్రం 41 మంది గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల్లో 11వ రోజు ఉదయం 68 మంది, సాయంత్రం 41 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జనరల్‌లో 373 మందికి గాను 368 మంది హాజరయ్యారని, వొకేషనల్‌లో 547 మందికిగాను 484 మంది పరీక్షలు రాసినట్లు పేర్కొన్నారు. సాయంత్రం జరిగిన పరీక్షలకు జనరల్ విభాగం 225 మంది విద్యార్థులకుగాను 221 మంది విద్యార్థులు, వొకేషనల్ విభాగంలో 545 మందికిగాను 508 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు హాజరయ్యారని ఆయన వివరించారు.డిసిఇ కన్వీనర్‌గా బచ్చన్నపేటలోని మోడల్ జూనియర్ కళాశాలలో, పట్టణంలోని గౌతమి వొకేషనల్ కళాశాలలో, ఎస్సార్ ఒకేషనల్ కళాశాలలో తనఖీ చేసినట్లు తెలిపారు. డిసిఇ సభ్యులు అంజనేయరాజు, లలితలు దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళశాలలో తనిఖీలు చేసినట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు స్టేషన్‌ఘనపూర్‌లోని సాయివైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో, జాఫర్‌ఘడ్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో తనఖీలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఉదయం, సాయంత్రం వేళల్లో జరిగిన పరీక్షలకు 1690 మంది హాజరు కావల్సి ఉండగా 109 మంది గైర్హాజరు కావడంతో 1581 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో జెడ్పిఎస్ఎస్ పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. 29 ఏళ్ళ తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన గురువులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పలోజు బ్రహ్మచారి, ఆంజనేయులు, హరి శంకర్, మంచాల వెంకటయ్య, బాల్‌రెడ్డి. సుదర్శన్,నరసింహారెడ్డి,గట్టు రామచంద్రం, కూరెళ్ల మల్లారెడ్డి, బాలయ్య, చలపతి, విద్యార్థులు ఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గుర్రపు బాలరాజు, సందెల బాలసిద్దులు, కోడూరి మహాత్మాచారి, ఎండి సమయుద్దిన్, రామదాసు, నరసింహులు, తంగళ్ళపల్లి రవీందర్, సందెల సతీష్ కుమార్, యాకూబ్, విద్యార్థినులు రజిని, నికత్ సుల్తానా, 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సైకో హరిహర కృష్ణను ఉరితీయాలి

సేవాలాల్ సేన మండల ప్రచార కార్యదర్శి చిరంజీవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం



నవీన్ హత్యకు కారకులైన సైకో హరిహర కృష్ణను ఉరితీయాలని సేవాలాల్ సేన మండల ప్రచార కార్యదర్శి చిరంజీవి నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని మహాత్మాగాంధీ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ చదువుతున్న నవీన్ అనే విద్యార్థిని పార్టీకి అని పిలిచి ప్రేమ నెపంతో చంపిన హరిహర కృష్ణ అనే వ్యక్తి, అతని స్నేహితులు అందరూకలిసి సైకోగా వ్యవహరించి అతిక్రూరంగా చంపిన వీరికి ఉరితీయాలని, పిల్లలకు కాలేజీకి పంపేటప్పుడు చదువుతున్నారా లేదా తల్లితండ్రులు కూడా వారి యొక్క ప్రవర్తనలపై దృష్టి సారించాలని, సైకోగా వ్యవహరించిన హరిహర కృష్ణ, వారి యొక్క స్నేహితులైన వారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉరిశిక్ష వేయాలని సేవాలాల్ సేన మండల కమిటీ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మ నాయక్, నాగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అడక్కసీ జీవోను వెంటనే రద్దు పరచాలి

తెలంగాణ మాదిగ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐలయ్య

నవతెలంగాణ-తొర్రూరు



ఉపాధ్యాయ ప్రమోషన్ల విషయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన వాటా విషయంలో ఆటంకిగా మారిన అడక్కసి అనే పదాన్ని వెంటనే తొలగించాలని తెలంగాణ మాదిగ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మాదిగ ఉద్యోగ సమాఖ్య ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డివిజన్ బాధ్యుల సమావేశం స్థానిక అతిథి గృహంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఐలయ్య పాల్గొని మాట్లాడారు. జీవో ఎంఎస్ నెంబర్ 2, 2003, జీవోఎంఎస్‌నెంబర్ 18, 2005 లలో అడక్కసి అనే పదాన్ని తీసుకొని వచ్చి, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు సరిపడ ఉన్నారని అనే తప్పుడు సంకేతంతో, అగ్రవర్ణ మనువాద సంఘాల మాటవిని, ప్రమోషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు 2005 నుండి అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అడక్కసీ అనే పదాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఉపాధ్యాయులందరిని సిద్ధం చేస్తామని హెచ్చరించారు. మిగతా ఉపాధ్యాయ సంఘాలు కూడా అడక్కసి రద్దు పోరాటంలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరంఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ మాట్లాడుతూ అడకేసీ అనే పదం ఉండడం వలన ఓపెన్ క్యాటగిరీలో ఎంపిక కాబడిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను ప్రమోషన్ల విషయంలో మాత్రం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను రాష్ట్రంలోకి తీసుకొని రావడం వలన మెరిట్ తక్కువగా ఉన్న, వెనక ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా అడక్కసి అనే పదం వలన 75శాతం ఖాళీలను ఓసీలు, బీసీలు పంచుకునే విధంగా, ఎస్సీ, ఎస్టీలను రానీకుండా చేస్తున్నారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. అందువలన అడక్కేసి అనే పదాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సమైక్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తొర్రూర్ డివిజన్ బాధ్యులు గుండాల రంజిత్, టీ.రాయలు, దండ్రే నరస య్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ ప్లీనరీకి హాజరైన అయూబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



చత్తీస్‌గడ్ రాజధాని రాయపూర్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ 85వ జాతీయ సదస్సుకు వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పీసీసీ కార్యదర్శి మహ్మద్ అయుబ్ హాజరయ్యారు. ఈసందర్భంగా అయూబ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయుబ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏపుగా పెరిగిన కోనోకార్పస్ చెట్లు

పట్టణంలో తొలగింపు-కలెక్టరేట్‌లో మినహాయింపు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తుగ్లక్ చర్యలకు ప్రతీ రూపకంగాను, పక్షులు సైతం వాలని చెట్లుగా సాధారణ ప్రజలు చెప్పుకుంటున్న కోనోకార్పస్ చెట్లు జిల్లా కేంద్రమైన కలెక్టరేట్‌లో ఏపుగా పెరుగుతున్నాయి. ప్రతికూల పరిస్థితులను సైతం తట్టుకొని నిలపడుతాయని గతంలో పట్టణమంతా కోనోకార్పస్ మొక్కలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నాటించారు. అంతే కాకుండా రహదారుల వెంట, గ్రామ పంచాయతీల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ అవి మనకు కనిపిస్తూనే ఉంటాయి. ఏమి జరిగిందో ఏమో కాని ఈ చెట్ల వల్ల మంచి కంటే మానవ మనుగడకు చెడే ఎక్కువగా జరుగుతుందనేది ప్రచారంలోకి వచ్చింది.దీంతోపట్టణంలో చౌరస్తాలో నాలుగు వైపుల నాటిన ఈ మొక్కలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగించారు. కోనోకార్పస్ మొక్కల శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు వ్యాపిస్తాయనే కారణంగా వాటిని నిర్మూలించినా ఇంకా అక్కడక్కడ మనకు దర్శనమిస్తూనే ఉన్నాయి. కాని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఈ చెట్లు ఏపుగా పెరిగి చూపరులకు దర్శనమిస్తున్నాయి. పక్షులు సైతం వాలని చెట్లుగా సాధారణ ప్రజలు పిలుచుకునే ఈ ప్రమాదకరమైన చెట్లను కలెక్టరేట్‌లో ఎందుకు తొలగించడం లేదోనని ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. చెట్లను తొలగించమని చెప్పిన ప్రభుత్వం నర్సరీల్లో వీటి పెంపకాన్ని మాత్రం నిషేధించాలని ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం గమనార్హం.

ప్రభుత్వానిది తుగ్లక్ చర్యలు : సింగారపు రమేష్ సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు, జనగామ



మానవ మనుగడకు మొక్కలు మంచివే అయినప్పుడు ప్రభుత్వం సిఫారసు చేసి పెంచిన మొక్కలను తొలగించడం తుగ్లక్ చర్య. కోనోకార్పస్ అనే చెట్లు ప్రజల ఆరోగ్యానికి హానికర మన్నప్పుడు వాటిని పెంచకపోవడమే బాగుండేది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే వాటిని మున్సిపాలిటీలో పెరిగిన తరువాత తొలగించడం తుగ్లక్ చర్యను మరిపిస్తుంది. పట్టణంలో తొలగించిన మొక్కలు కలెక్టరేట్‌లో పెంచుతుండడం పట్ల ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో జిల్లా పాలకులు వివరించాల్సి ఉంటుంది.



మహిళా క్రీడోత్సవాలను విజయవంతం చేయండి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న

నవతెలంగాణ-నల్లబెల్లి

నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ప్రారంభం కానున్న మహిళ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని జెడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ప్రాంగణంలో మహిళ క్రీడోత్సవాలకు ఏర్పాటు చేసిన క్రీడా స్థలాన్ని ఆదివారం పరిశీలించి ఆటలకు అనువైన విధంగా మరమ్మత్తులు చేపించి సంబంధిత అధికారులకు సూచనలు చేసిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మండల సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎం, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించే క్రీడ పోటీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు రాజులపాటి ఉమా అశోక్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సౌజన్యంతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఫిబ్రవరి 27 సోమవారం నుండి నాలుగు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్న మహిళలు ఉత్సాహవంతంగా పోటీల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. క్రీడల ప్రారంభానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథులుగా హాజరవుతారనిఅన్నారు. మహిళామణులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.

ర్యాగింగ్ నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



నవతెలంగాణ-గార్ల

వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్ విద్యార్థి సైఫ్‌ను ర్యాగింగ్ నిరోధక చట్టం క్రింద వెంటనే శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరినాయక్ మాట్లాడుతూ కేఎంసీలో పిజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని వేధింపులకు గురి చేస్తూ సీనియర్ విద్యార్థులు తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడ్డారని దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకునే విధంగా ఇబ్బందులకు గురి చేయడం దారుణ మని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పదేపదే పాల్పడుతున్న సీనియర్ విద్యార్థులకు కనీసం ప్రిన్సిపల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించడం, మందలించడం వంటి చర్యలు చేపట్టకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టాలపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండాచట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మాలోత్ శాంతి కుమార్, నాయకులు భూక్య పుల్ సింగ్, లకావత్ శ్రీను, గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కుంట తండాలో బొడ్రాయి ప్రతిష్ట

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని గణేష్‌కుంట తండాలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటి రెండురోజులు ప్రత్యేక పూజలు చేసి మూడో రోజు వైభవంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. గ్రామస్తుల బంధువులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మూడురోజులు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బోనాలు వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ కుటుంబ సమేతంగా బొడ్రాయి ప్రతిష్ఠలో పాల్గొని ముందుండి కార్యక్రమాన్ని విజవంతం చేశారు.





దళిత గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి

జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

జ్యోతిబాపూలే, అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు అందరూ దళితగిరిజన విద్యార్థుల సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడాలని జెడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత, గిరిజన పిల్లలు అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారి యొక్క క్షేమాభివృద్ధి , విద్యాపరంగా మనందరి మీద ఉందని, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అనేకసంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మనఊరు-మనబడి కార్యక్రమం అనేది పాఠశాలల యొక్క మౌలిక అవసరాలను తీర్చడమే కాకుండా, గ్రామ, విద్యార్థుల అభివృద్ధిలో ఎంతో విశేషమైనదని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆధార అభిమానాలతో పాటుగా విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాగంటి ప్రభాకర్, అజయ్, నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాయిశెట్టి ఉపేందర్, వెంకన్న, నాగన్న పాల్గొన్నారు.

భారత్ అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుంది

బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య



నవతెలంగాణ-తొర్రూరు

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పెదగాని సోమయ్య అన్నారు. ఆదివారంప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో బాగంగా స్థానిక భీరప్ప నగర్‌లో శక్తి కేంద్రం ఇంఛార్జి శివసాయి ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారత్‌ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పేదల కష్టాలను స్వయంగా అనుభవించిన వ్యక్తిగా తనలాంటి పరిస్థితి ఎవ్వరికి రాకూడదని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు అండా బీజేపీ జెండా అని తెలిపారు.ప్రతీ పేదవారికి కార్పోరేట్ వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకం రూపొందించి ప్రజారోగ్యం పట్ల నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.మోడీనాయకత్వంలో భారత్ అత్యంత సురక్షితంగా, సుభిక్షంగా ఉందని ఆయన నాయకత్వం ఈదేశానికి శ్రీరామ రక్ష అని కొనియాడారు.కరోనా విపత్తు వేళా ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా, అన్ని రంగాల్లో పూర్తిగా దెబ్బతిన్న దుర్భర పరిస్థితిలో ప్రపంచ వ్యాప్తంగా కరోనా నివారణ వ్యాక్సిన్ అందించి అందరికీ భారత్ అండగా ఉంటుందని భరోసా కల్పించిన ఘనత మోడీకి దక్కింది అని తెలిపారు. బీజేపీ భరోసా యాత్ర, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేస్తున్నారని, తమ కష్టాలను తెలియజేస్తూ బీజేపీకి ఉంటాం అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పి బీజేపీని బలపరుస్తారని, రాష్ట్రంలో బీజేపీ కమలం జెండా ఎగురడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బూత్ అధ్యక్షులు ఉల్లెంగుల రాజేష్, నాయకులు వడ్లకొండ రవి, ఎనగందుల శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య గౌడ్, పాకనాటి దామోదర్ రెడ్డి, లేగా రాంమోహన్ రెడ్డి అన్నారు. ప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని రొట్లబండ తండాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో భారీ మెజార్టీతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్, తళారి సోమయ్య, అనిల్, కోట కుమార్, సూక్య, తదితరులు పాల్గొన్నారు.



అనాథ పిల్లలను చేరదీయడం అభినందనీయం

ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-దంతాలపల్లి

బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలను, వృద్ధులను చేరదీసి వారి బాగోగుల కోసం సేవ చేయడం అభినందనీయమని ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అనాథ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పిల్లలచే కేక్ కట్ చేపించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారి బాగోగులను చూస్తూ ప్రయోజకులను చేయుటకు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. బాలవికాస సంస్థ దాతల సహాయంతో అనాథలను, వృద్ధులను చేరదీసి వారి బాగోగులను చూడటంతోపాటు 6500గ్రామాల్లోత్రాగునీరు,విద్య,వైద్యం,పారిశుధ్యం,సేంద్రియ వ్యవసాయం, వితంతు వివక్షత నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి గ్రామాల్లో మార్పు తీసుకరావటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీష్, మండల రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లాద్రి మల్లారెడ్డి,మండల కో-ఆర్డినేటర్లు సుకన్య,శోభ,స్వర్ణలత, స్వరూప, యాకలక్ష్మి, వెంకటరత్నం, హిమాదేవి,ఉపేంద్ర,చాంద్ బీ తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రస్తుత పరిస్థితుల్లో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఆర్డీవో కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో నోపా క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాల నుండి నాయి బ్రాహ్మణులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. నాయిబ్రాహ్మణుల పొట్టగొడుతూ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ శక్తులకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దన్నారు. దేవాలయాల్లో ఏర్పాటు చేసే కమిటీల్లో నాయి బ్రాహ్మణులను కమిటీ సభ్యులుగా నియమించి, కళ్యాణ కట్టల్లో భాగస్వామ్యం చేయాలన్నారు.నాయి బ్రాహ్మణులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, వృత్తిపరమైన రుణాలలో అందించి ఆర్థిక భరోసాను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ యువతకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇప్పించి అధునాతనమైన సెలూన్‌లను ఏర్పాటు చేయించి యువతకు చేయూత అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నోపా జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, కోశాధికారి జంపాల యాకయ్య, నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొలిపాక సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి యుగంధర్,నోపా కొత్తగూడ నాయకులు మొగిలిచెర్ల లక్ష్మీనారాయణ, వేయికండ్ల జితేందర్, యాదగిరి కిరణ్ కుమార్,మురహరి రవికుమార్, జంపాల మురళి, నాగబెల్లి శోభన్, వివేక్, రాకేష్, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబాన్ని ఆదుకుంటాం

బాధ్యులను శిక్షిస్తాం - మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



వైద్య విద్యార్థిని ధరావతు ప్రీతి కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ప్రీతి వైద్యరంగంలో ప్రతిభను కనబరుస్తూ పీజీ చదువుతుందని తెలిపారు. ర్యాగింగ్ భరించలేక ప్రీతి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని తెలిపారు. ప్రీతి ప్రాణాపాయ స్థితిలో ఉండడం బాధాకరమన్నారు. బాధ్యులను వదలబోమని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ప్రీతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

మండల కేంద్రంలో క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి మండల కేంద్రంలో క్షుద్ర పూజల కలకలంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఓ నాలుగేళ్ల చిన్నారి గత రెండు నెలల క్రితం మృతి చెందగా మండల కేంద్రం శివారు బతుకమ్మ కుంట ప్రాంతంలో ఖననం చేశారు. కాగా గత మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు బాలుడి సమాధిపై కొంత మేరకు మట్టిని తొలగించి పసుపు, కుంకుమలు మనిషి రూపంలో ఉండే బొమ్మ, వివిధ వస్తువులతో అక్కడ పూజలు చేయడం కలకలం రేపుతోంది. ఈ ఘటన ఆదివారం బయటికి రావడంతో స్థానిక కుటుంబ సభ్యులతో పాటు పంట పొలాలకు వెళ్లే రైతులు, బతుకమ్మకుంట శివారు కార్యనావాడ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు ఈ ప్రాంతంలో చోటు చేసుకోలేదని, ఇక ముందు కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కార్మికుల పక్షాన పోరాడేది సీఐటీయూ మాత్రమే

జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి - సీఐటీయూలో భారీ చేరికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడేది సిఐటియు మాత్రమేనని ఆసంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. ఆదివారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డుల సంఘం అధ్యక్షుడు మాసాని భాస్కర్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు భారీ సంఖ్యలో సిఐటియులో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సాగర్, ముక్కెర రామస్వామి జిల్లా సహాయ కార్యదర్శులు అక్కనపెల్లి యాదగిరి, తుమ్మల సాంబయ్యలు సెక్యూరిటీ గార్డులకు సిఐటియు జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాల వల్ల రైతులు కూలీలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు జీవో నంబర్ 21 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, మార్కెట్ కమిటీల నుండే జీతాలు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపడుతున్న కార్మిక కర్షక సంఘర్షణ ర్యాలీ ధర్నా కార్యక్రమానికి సెక్యూరిటీ గార్డులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సమావేశానంతరం వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా అక్కనపెల్లి యాదగిరి అధ్యక్షునిగా సింగారపు యాకయ్య, కార్యదర్శిగా మెరుగు యాకయ్య, కోశాధికారిగా ఎండి యాకూబ్ అలీ, ఉపాధ్యక్షులుగా యాకయ్య, సందీప్ కుమార్, సహాయ కార్యదర్శిగా చిర్ర యాకూబ్, శ్రీనివాస్ సభ్యులుగా రవీందర్, రాజు, రేణుకలు ఎన్నికయ్యారు.



దేవానాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు



నవతెలంగాణ-పాలకుర్తి

ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండలంలోని మల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు దేవా నాయక్ ఇటీవలే గుండెపోటుతో మరణించగా ఆదివారం రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావులు దేవా నాయక్ సతీమణి, సోదరుడు మాజీ జెడ్పిటిసిలు గుగులోతు పార్వతి, గుగులోతు వాసు నాయక్‌లతో పాటు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దేవా నాయక్ మరణం ఆ కుటుంబానికి ఆ గ్రామానికి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చిల్పూర్ బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఆదివారం ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావాలని చైర్మన్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ వెంకట్రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సావిత్రి శ్రీ రంగాచార్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైఫ్‌ను ఉరితీయాలి - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



నవతెలంగాణ-పాలకుర్తి

వైద్య పీజీ విద్యార్థిని ధారావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసిన సైఫ్‌ను ఉరితీయాలని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థి ప్రీతిపట్ల ర్యాగింగ్‌కు పాల్పడిన సైఫ్‌ను ఉరితీయాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సంధ్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరవాత్ సురేష్ నాయక్,పాలకుర్తి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్‌నాయక్‌లతో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాగింగ్ పేద వర్గాలకు చెందిన అమ్మాయిలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బాధ్యులైన కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు, నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌కు గురైన ప్రీతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడి లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్, హెచ్వోడీలను సస్పెండ్ చేసి ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్, లాకావత్ రవి నాయక్, కునుసోత్ రవి నాయక్, జాటోత్ రాము, దారావత్ హేమాన్, జాటోతు సిద్ధూ, ధరావత్ హరి చందర్, బానోత్ అనిల్ కుమార్, ధారావత్ తిరుపతి, లాకావత్ తిరుపతి, హతీ రాం, ఎడవల్లి సోంమల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

అవకాశవాదుల మాటలు నమ్మొద్దు

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

గ్రామంలో కొంతమంది అవకాశవాదులు రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బంది చేస్తూ, వారి కల్లబొల్లి మాటలతో, మాయ మాటలు చెప్తూ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను అనేక ఇబ్బందులు చేస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో రోడ్డు విస్తరణ పనులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాలినడకన నడుస్తూ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన భాదితులతో మాట్లాడారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన 33 కుటుంబాలకు ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూం మంజూరు చేసి మంజూరు పత్రాలు కూడా ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. త్వరగా మంజూరైన ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కొంతమంది అవకాశవాదులు గ్రామంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేసుకుంటుంటే వారికి అబద్ధాలు చెప్తూ వారి స్వార్థ ప్రయోజ ప్రయోజనాల కోసం అయోమయానికి గురి చేస్తున్నారని అందుకే నేను గ్రామంలో తిరుగుతూ వారికి భరోసా కల్పిస్తున్నానని అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని దొంగలు ఎవరు ఎన్ని మాటలు చెప్పినా నమ్మవద్దని ఏ సమస్య ఉన్నా నాకు చెప్పుకోవాలని ప్రజలకు సూచించారు. స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామ అభివృద్ధిని ఒక రిద్దరూ స్వార్థపూరిత నాయకులు గ్రామాభివృద్ధిని అడ్డుపెట్టుకొని ఆటలాడుతూ ఆటంకంగా మారిండ్లని, వారిని గుర్తించి తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెప్తామని అన్నారు.

గ్రామస్థులతో మాటామంతీ...

గ్రామంలో ఎమ్మెల్యే చల్లా గ్రామస్థులతో కలిసి ముచ్చటించారు. గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనుల గురించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారితో కాసేపు పాత పరిచయాలతో అనేక విషయాల గురించి సమస్యల గురించి అడిగి నందుకు, కాలక్షేపం చేసినందుకు గ్రామస్తులు ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి, ఎనుకతాళ్ల రవీందర్, నాయకులు మిల్కూరి రామచంద్రారెడ్డి, కర్ర రాజిరెడ్డి, గాయపు మాధవరెడ్డి, బిజెపి జిల్లా నాయకులు నరహరి సమ్మిరెడ్డి, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ భావజాలం వైపు మొగ్గు చూపుతున్నారు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-మట్టెవాడ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి గెలుపొందిన సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సాకరాశికుంట జంక్షన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఎస్ఎఫ్ఐ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ శుక్రవారం రోజున హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగాయి అందులో భాగంగానే ఏబీవీపీపై ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ విజయకేతనం జెండా ఎగరవేసింది. దేశంలో విద్యార్థి సంఘాలలో మొదటి స్థానంలో విద్యార్థుల కోసం పోరాటాలు చేసే సంఘంగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందన్నారు. నూతన విద్యా విధానంలో మతతత్వాన్ని జొప్పించే ప్రయత్నం చేస్తుందన్నారు ఈ మధ్యకాలంలో అది బాగా విద్యార్థుల మధ్య కులమత చిచ్చులు పెడుతుందన్నారు. ఒక వైపు అంబేద్కర్ గురించి గొప్పలు చెప్పుకుంటూనే భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను మొత్తం కార్పొరేటికరణ చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగ యువత పెరుగుతుంది నూతన విద్యా విధానంలో శాస్త్రీయ భావజాలం కాకుండా మత చాందస భావాలను జొప్పించే ప్రయత్నం చేస్తుంది కాబట్టి వీటన్నింటినీ విద్యార్థులు గమనిస్తున్నారున్నారు.కాబట్టే విద్యార్థులు మంచి భవిష్యత్తును ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐని గెలిపించారు అని అన్నారు. దీన్ని మేధావులు ప్రజాస్వామికవాదులు లౌకికవాదులు అందరూ కలిసి హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజ వర్ధన్, దిలీప్, ప్రశాంత్, సంతోష్, అశోక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

భర్తపై దాడి - ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

భర్తపై దాడికి పాల్పడిన భార్య, ఆమె సోదరుడు, తండ్రి పై కేసులు నమోదు అయిన సంఘటన చెన్నారావుపేట పోలీసు స్టేషన్ పరిధిలో నెలకొంది. ఎస్.ఐ. తోట మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోపనగడ్డ తండా గ్రామానికి చెందిన బాధావతు బాలుపై ఈనెల 21వ తేదీన అతని భార్య అరుణ, భార్య సోదరుడు సాగర్, తండ్రి నర్సింహాలు కర్రలతో దాడి చేయడంతో బాలు తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాలు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తోట మహేందర్ తెలిపారు.

ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో గిరిజనులకు అన్యాయమే



- గిరిజనుల భాషకు లిపి ఇవ్వాలి
- ఢిల్లీలో సేవాలాల్ మహారాజ్, కొమరం భీమ్ భవనాలను నిర్మించాలి
- గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- మరో సేవాలాల్‌గా సీఎం కేసీఆర్
- మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో గిరిజనులు అడుగడుగున అన్యాయానికే గురవుచున్నారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు ఆరోపించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామా యాడి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంతో పాటు, సేవాలాల్ ఆలయ నిర్మాణం, మేరామా యాడి ఆలయ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజలో చెందిన సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి బాపూ సింగ్ మహారాజ్, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, మహబూబాబాద్, జనగామ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బిందు, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎంపీ సీతారాం నాయక్‌లతో కలిసి మంత్రులు సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావులు పాల్గొని సేవాలాల్ జయంతితో పాటు, ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి రాథోడ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావులు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాల పేరుతో మతతత్వాన్ని రెచ్చగొడుతూ హిందూయిజం ముసుగులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. భారతదేశంలో 15 కోట్ల మంది జనాభా కలిగిన గిరిజన భాషకు లిపి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిదవ షెడ్యూల్ చేర్చి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి గిరిజన భాషకు లిపి కేటాయించి గిరిజన భాషను జాతీయ భాషగా గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనుల రిజర్వేషన్ పట్ల కేంద్ర ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఓట్ల కోసం రాజకీయాలు తప్ప గిరిజనుల సంక్షేమాన్ని నేటి బిజెపితో పాటు గత పాలకులు ఎన్నడూ పట్టించుకోలేదన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తూ మరో సేవాలాల్‌గా అవతారమిత్తాడని అన్నారు.50 ఏళ్లుగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సింది పోయి, 200 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారని విమర్శించారు. అవకాశవాదుల కుట్రలను తిప్పి కొట్టాలని గిరిజనులకు మంత్రులు పిలుపునిచ్చారు. పాలకుర్తి ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా ఉండటం 284 ఏళ్ల కిందట పుట్టిన సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రెండు కోట్ల వ్యయంతో బీజం పడడం అభినందనీయమన్నారు. గిరిజనులకు పాలన సౌలభ్యం అందుబాటులో ఉండే విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మూడువేల 146 గిరిజన తండాలకు నూతన గ్రామపంచాయతీలనుఏర్పాటు చేశారని. గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం 6 వందల కోట్లను విడుదల చేశామని తెలిపారు. తండాల్లోని రోడ్లు మౌలిక వసతుల కోసం 20 కోట్లు మంజూరు చేస్తానని ఏప్రిల్‌లో మరో 30 కోట్లు కేటాయిస్తానని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఆలయ నిర్మాణానికి కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పాలకుర్తి ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని మహాకవులు ఇక్కడే జన్మించారని, ఈ ప్రాంతాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ 100 కోట్ల నిధులను మంజూరు చేసి పర్యాటక పనులు చురుగ్గా సాగుచున్నాయని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. పండుగలకు గుర్తింపు దేశంలో తెలంగాణలో తప్ప మరెక్కడ లేదని మంత్రి ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాదులో గల ట్యాంక్ బండ్ పై నిర్మించేందుకు మంత్రులు దృష్టి పెట్టాలని మాజీ ఎంపీ సీతారాం నాయక్ సూచించారు. ఆయన బోధనలను ప్రభుత్వమే విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తా నుండి గిరిజన సాంప్రదాయ దుస్తులతో గిరిజన మహిళలు ఆట పాటలతో నత్యం చేస్తూ సేవాలాల్ మందిర నిర్మాణ ప్రదేశానికి చేరుకున్నారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ ఉద్యోగుల విభాగం నాయకులు ధారావతు కిషన్ నాయక్, గుగులోతు శంకర్ నాయక్, ధరావతు జై సింగ్ నాయక్, ధరావతు రామ్ సింగ్ నాయక్, ఆలయ నిర్మాణ కమిటీ సలహాదారులు లావుడియా ఫుల్ సింగ్ నాయక్, ధరావత్ మోహన్ గాంధీ నాయక్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో కృష్ణవేణి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు , జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు లావుడియా మల్లు నాయక్, దేవేందర్ నాయక్, మహేందర్ నాయక్, నాగరాజు నాయక్, లక్కావత్ వెంకట్ నాయక్‌లతోపాటు నియోజకవర్గంలోని గిరిజన ప్రజాప్రతినిధులు, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బండి సంజయ్‌ను జోకర్ మాదిరి చూస్తున్నరు

రాజకీయంగా, పరిపాలనలో సమర్థుడు కేటీఆర్

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్న మూర్ఖులు బీజేపోల్లు

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతుంటే ఒక జోకర్ మాదిరి ప్రజలు చూస్తున్నారని జాతీయ పార్టీ అధ్యక్షుడిగా హుందాతనం మరిచి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం అడ్డుకుంటున్న మూర్ఖులనీ, కేంద్ర ప్రభుత్వపు పథకాలతో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగిందనో, కనీసం పేదలకు న్యాయమైన విద్యనందించామనో, చక్కని విద్యా పథకం తెచ్చామనో చెప్పుకునే పరిస్థితి ఆ పార్టీ ఈప్రాంత నాయకులకు లేదని, భాజపా నాయకులంతా చవటలు దద్దమ్మలని ఒకటికి వందసార్లు చెబుతానని, ఎనిమిదేళ్ల పాలనలో నిరూపనైందని, తాను మాట్లాడేది తప్పైతే ఈ గొప్ప పనులు చేశామని చెబితే, తాననే మాటలు వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. నియోజక వర్గ కేంద్రంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన, రాజకీయంగా తనకంటూ ప్రత్యేకమైన స్థానంతో పాటుగా, ఇక్కడి పరిశ్రమలకు పెట్టుబడులను ఆకర్షించడంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రపంచంలో అనేక సంస్థలు కేటీఆర్ సమర్థతను గుర్తించి అంతర్జాతీయ సమావేశాలకు ఆహ్వానించడం గొప్ప విషయమన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిదేళ్ల కాలంలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే మోడల్ నిలిచాయని, తెలంగాణకు కెసిఆర్ నాయకత్వం శ్రీరామరక్షయని, తన నాయకత్వంలో రాష్ట్రం భద్రంగా ఉంటుందని, హక్కులు కాపాడబడతాయని అన్నారు. ప్రభుత్వాన్ని, పార్టీని విమర్శించే బీజేపి, కాంగ్రెస్, చిన్నాచితకా ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీని పాదయాత్రల్లో విమర్శిస్తూ కేసీఆర్ పై బిజెపి కాంగ్రెస్ పాదయాత్రలు చేస్తున్నారని అధికార పార్టీని విమర్శిస్తూ కేసీఆర్ పై ఆరోపణలు చేసేందుకే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలకు అమలవుతున్న పథకాలను తెలుసుకొని తప్పులు దొర్లితేనో, ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేయాలని హితవు పలికారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వంతో తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని, ఈ ప్రాంత ప్రజలకు బిజెపి ఏమి ఇచ్చారు...? ఏమి తెచ్చారు...? చెప్పలేని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. విభజన హామీలు నెరవేర్చని చవటలు, దద్దమ్మలని ఈ ప్రాంత నాయకులు కిషన్ రెడ్డి, బండి, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పెద్దగా పట్టించుకోరని, పూర్తిగా విశ్వసించే పరిస్థితి లేదని, బహునాయకత్వం, విభేదాలు వల్ల లేచే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగునీరు, మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని, కెసిఆర్ సాధించిన ప్రగతని వివరించారు. బండి సంజయ్ బ్రోకర్ అని భాజపా పార్టీ ప్రణాళిక బద్ధంగా లేదని, భాజపా రోజు రోజుకు ప్రజాదారణ కోల్పోతున్నదని, కేవలం కెసిఆర్ పాలన, కుటుంబ సభ్యులపై ఆరోపణ చేయడమే విధానంగా మారిందని, జాతీయ పార్టీగా స్పష్టమైన విధానం లేదని ఆరోపించారు. కుటుంబ పాలన కాదని, ప్రజల ద్వారా చట్టసభల్లోకి వచ్చారే తప్పా, నామినేటెడ్ పదవులతో మంత్రులు కాలేదని గుర్తు చేశారు. తెలంగాణ బద్ధ వ్యతిరేకి పార్టీగా బిజెపిని రాష్ట్ర ప్రజలు ఏ విధంగానైనా ఆహ్వానించరని బీఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకూ అంతకంత పెరుగుతుందని బిజెపి కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని స్పష్టం చేశారు. నేటి కేటీఆర్ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతగా కేటీఆర్ సభకు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎమ్మెల్యే రాజయ్య పిలుపు నిచ్చారు. సాగునీటి రంగంలో సృష్టికి ప్రతి సృష్టి చేసిన ఘనత కేసిఆర్ అని, ప్రజలే ప్రతిపక్షాలకు సరైన సమయంలో సమాధానం చెప్పే సమయం వస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని తరిగొప్పుల, చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి, కొండాపూర్, వంగాళపల్లి, నష్కల్, ధర్మసాగర్‌లోని పలు గ్రామాలకు ఎత్తిపోతల పథకం ఎంతో దోహదపడుతుందని జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి అన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజల మద్దతు కేసీఆర్ ప్రభుత్వానికి ఉందని నోటికి ఎంత వస్తే అంతగా ప్రతిపక్షాలు వాగుతున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ బీసీ నాయకుడిగా ప్రధాని మోడీ ఈ రాష్ట్ర లో బీసీలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, యాదగిరి, రాజేష్ నాయక్, గట్టయ్య, సర్పంచులు చంద్రయ్య, మల్లేశం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, యూత్ నాయకులు సాయి, పొన్న రాజేష్, గుండె మల్లేష్, గాదె రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వెలుగులు నింపే అన్ మ్యాన్డ్ కార్మికుల జీవితాల్లో చీకట్లు

- చాకిరి భారెడు వేతనం మూరేడు
- ఉద్యోగ భద్రత లేదు
- సమస్యల్లో ఎన్పీడీసీఎల్ కార్మికులు



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామాల్లో విద్యుత్ సమస్య లేవీ తలెత్తిన అన్ మ్యాన్డ్ (ప్రత్యామ్నాయ) కార్మికులే ముందు గుర్తుకొస్తారు. ఏ సమయం అయినా వారు రావాల్సిందే. ఎన్పీడీసీఎల్‌లో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నా వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. విద్యుత్తు సిబ్బందికి సహాయకారిగా మాత్రమే ఉండాల్సిన వీరు అన్ని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వీరికి పనికి తగ్గ వేతనం అందడం లేదు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబ సభ్యులు దిక్కులేని వారు అవుతున్నారు. నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ విద్యుత్ సంస్థలో 2013 నుంచి అన్ మ్యాన్డ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ చాలీచాలని వేతనంతో కాలం వెలబుచ్చుతున్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలో 50 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు పనిచేస్తుండగా, మహబూబాబాద్ జిల్లాలో 106 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 1532 మంది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 59 మంది ప్రమాదవశాత్తు మృతి చెందగా, మరో 49 మంది కార్మికులు వికలాంగులయ్యారు. పనిచేస్తున్న కార్మికుల్లో దాదాపు అందరూ ఐటిఐ, డిప్లమా పూర్తి చేసిన వారే. విద్యుత్తు సిబ్బంది చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతీ పనిలో వీరిని భాగస్వాములను చేస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారు. స్తంభం ఎక్కడం, నియంత్రికలను సరి చేయడం, చెట్టుకొమ్మలను నరకడం, బిల్లుల రీడింగ్ తీయడం, వసూలు చేయడం, నాన్ స్లాబ్ మీటర్ రీడింగులు తీయడం, 11 కె.వి, 33 కెవి ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు పరిష్కరించడం, ఫ్యూజులు వేయడం, మరమ్మతులు చేయడం, మొండి బకాయిలను వసూలు చేయడం, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, తొలగించడం, ఇలా ప్రతి పనిలో వీరి పాత్ర కీలకంగా ఉంటుంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ఉప కేంద్రాలలో సిబ్బంది లేకపోతే వేరే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రమాదకరంగా విధులు...

సంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1532 మంది కార్మికులకు బేసిక్ వేతనం 10,478 కాగా అన్ని కటింగ్‌లు పోను 8,600 రూపాయల వేతనం చెల్లిస్తున్నారు. అయితే వీరు నిబంధనలకు విరుద్ధంగా స్తంభాలను ఎక్కాల్సి వస్తుంది. ఒకొక్కప్పుడు సమాచారాల్లోపంతో రాంగ్ ఎల్సి తీసుకోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. కొంతమంది స్తంభాల పైనుంచి పడి అంగవైకల్యానికి గురవుతున్నారు.

ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలి...

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న అన్ మ్యాన్డ్ కార్మికులను సంస్థ ఆర్టిజన్లుగా గుర్తించి విద్యుత్ సిబ్బందితో సమానంగా పనికి తగ్గ వేతనం చెల్లించాలని వీరు గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు. పిఎఫ్ లేదన్న సాకుతో గతంలో వీరిని ఆర్టిజన్లుగా గుర్తించలేదు. ప్రస్తుతం ప్రతీ అన్ మ్యాన్డ్ కార్మికుడికి పిఎఫ్ అమలవుతున్న దృష్ట్యా తమను సైతం ఆర్టిజన్లుగా గుర్తించాలని వేడుకుంటున్నారు.

ఆపరేటర్ ఉద్యోగాలను కేటాయించాలి...

సంస్థ చేపట్టే ఉద్యోగ నియామకాల్లో అన్ మ్యాన్డ్ కార్మికులకు సీనియార్టీ ప్రకారం జూనియర్ లైన్మెన్లుగా, ఖాళీగా ఉన్న ఆపరేటర్ ఉద్యోగాలను, విశ్రాంత ఉద్యోగులు నిర్వహిస్తున్న ఉద్యోగాలలో తమను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నారు.

సమాన పనికి... సమాన వేతనం చెల్లించాలి...

గుగులోతు బిచ్చు నాయక్, అన్‌మ్యాన్డ్ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి



2013 నుంచి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నాం. చాలీచాలని వేతనాలు ఇస్తున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ ఈ రెండు సౌకర్యాలు లేక ఆర్టిజన్లుగా గుర్తించలేదు. ఈ వ్యవస్థలో కటాఫ్ డేట్ ముందు నుంచి పని చేస్తున్న కార్మికులను ఆర్టిజన్గా గుర్తించాలి. ఖాళీగా ఉన్న సబ్ స్టేషన్లలో ఆపరేటర్లుగా నియమించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 59 మంది కార్మికులు చనిపోగా 49 మంది వికలాంగులు అయినారు. వీరిని సంస్థ ఆదుకోవాలి.

వెట్టి చాకిరి చేయిస్తున్నారు : మహమ్మద్ యాకోబు, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తొర్రూరు.



ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులతో ప్రభుత్వం సమయపాలన, జాబ్ చార్ట్ లేకుండా వెట్టి చాకిరి చేయిస్తుంది. చాలీచాలని జీతాలతో, అర్ధాకలితో అలమటిస్తున్నారు. వీరి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. అర్హులైన వారందరికీ పదోన్నతి కల్పించి వారిని ఆదుకోవాలి.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల దేవరుప్పుల 1990బి91 పూర్వ విద్యార్థుల సమ్మేళనం అక్షర గార్డెన్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కొమరయ్య,మల్లారెడ్డి,రామిరెడ్డి, యాదవరెడ్డి, నబి సాహెబ్, వనమాల రమేష్, మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్, ఎంఈఓ ఆప్పిడి చంద్రారెడ్డిలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ప్రేమతో ఆప్యాయంగా పరిచయ కార్యక్రమాలు చేసుకున్నారు.ఎన్నో సంవత్సరాల తర్వాత కుటుంబ సమేతంగా కలిసి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా చదువుకున్న పాఠశాలకు ఉపయోగపడే విధంగా సామాగ్రిని అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాముని రామచంద్రు, సోమల్లు, పుప్పాల వెంకన్న, వెంకటరమణ, రామచంద్రారెడ్డి, మహ్మద్ రసూల్, కోతి నరేందర్,గనగానికి సోమన్న, బుక్క రామన్న, లక్ష్మన్న పరశురాములు,నల్ల అండాలు, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కల్పన, ఉమా, సారమ్మ, యాకూబ్ బి,అంజమ్మ,ఉప్పలయ్య పాల్గొన్నారు.

పోతన విగ్రహ నమూనాను పరిశీలించిన మంత్రులు



నవతెలంగాణ-పాలకుర్తి

మహా భాగవత గ్రంథకర్త బమ్మెర పోతనతో పాటు సరస్వతి విగ్రహ నమూనాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పరిశీలించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నమూనాలను పరిశీలించిన అనంతరం మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్లు మాట్లాడుతూ మూడు కోట్ల వ్యయంతో 22 అడుగుల పోతన పంచ లోహ విగ్రహాన్ని, ఐదు అడుగుల సరస్వతి పంచలోహ విగ్రహాన్ని బమ్మెరలో ప్రతిష్ఠించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. బాసర సలహాలు బమ్మెరలోనే అక్షరాభ్యాసం చేసేందుకు శ్రీకారం చుడుతున్నమని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం కారిడార్‌గా మార్చేందుకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారని, పర్యాటక పనుల్లో పురోగతి సాధించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంత కవుల చరిత్రను ప్రపంచానికి చాటే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, జనగామ, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇన్‌టాక్ట్ కన్వీనర్ పాండురంగారావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా రవిగౌడ్

నవతెలంగాణ-హనుమకొండ

జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కక్కెర్ల రవి గౌడ్ నియమితులయ్యారు. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మెరబోయిన కేశవులు ఆదేశానుసారాం రాష్ట్ర కో ఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణి ఆదివారం నియకపు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ వడ్డేపల్లి కి చెందిన కకేర్ల రవి గౌడ్ గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు వెలికితీస్తున్నందుకు ఈ పదవిని ఇచ్చినట్టు ఉషారాణి చెప్పారు. అవినీతి రహిత సమాజన్ని నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామని రవి గౌడ్ అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కుంజ జయమ్మకు ఘన నివాళి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధి వీరాపూర్ గ్రామంలో కుంజ(నాలి) జయమ్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతిచెందిన విషయం విధితమే. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి జయమ్మకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు, అనాథలకు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మంకిడి బుచ్చయ్య, ఎన్పీడీసీఎల్ ములుగు డిఈ పులుసుం నాగేశ్వరరావు, హనుమకొండ ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ చేల సత్యం, స్థానిక సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, మంకిడి నర్సింహా స్వామి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ నాయకులు దిడ్డి మోహన్ మోహన్‌రావు, మంగపేట మండలం నరసిం హసాగర్ మాజీ సర్పంచ్ పాపారావు, మాజీ డిప్యూటీ డిఎంహెచ్వో, వైద్యులు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన తిర్వాయిముడి రవి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. బాధితుడి కుమారుడు తిర్వాయి ముడి సతీష్‌కు చెందిన 2004-05బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు చేయూతనందించారు. ఆదివారం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయ అందించారు. పూర్వ విద్యార్థులు పులి నరేష్ గౌడ్, అప్పాజీ రతన్, మోర శ్రావణ్, నాగేశ్వరరావు, రంజిత్, ఓడ రంజిత్, తడక ముంద్రాచి శివచంద్ర పల్నాటి నరేష్ చిక్కుళ్ళ వెంకటేష్ తడక అనిల్, కెక్కర్ల సంపత్, మర్రి నరేష్, ధూపటి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ కాజీపేట



కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధి తరాలపల్లి పాఠశాలలో 1985, 86 ఏడవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాటి ప్రధాన ఉపాధ్యాయులు ఏవివి చారి, జనార్ధన్ రావు, కోటయ్య హాజరైయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏవివి చారి మాట్లాడుతూ విలువలతో కూడిన చదువు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు ప్రయోజకులు అవ్వడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు వారి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనం దం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త బిచ్చగాళ్లు బీజేపీ నాయకులు : ఉపసర్పంచ్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలో ఎటువంటి అభివృద్ధి కి సహకరించని బిజెపి నాయకులు ఈ మధ్యకాలంలో కొత్త బిచ్చగాళ్ళ వలె తిరుగుతున్నారని బీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో స్వాతి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలో వాడవాడల సిసి రోడ్లు వేయిస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై బీఆర్ఎస్ నాయకుల పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. ధర్మారెడ్డి పై ఆరోపణలు చేస్తే పెసరు విజయచందర్ రెడ్డి, బిజెపి నాయకులను సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,కోఆప్షన్ సభ్యుడు ఎండి అంకుస్, సొసైటీ డైరెక్టర్ వీర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 4న సదరం క్యాంపు

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ దివ్యంగ ఉపాద్యాయులకు సదరం క్యాంపును మార్చి4న నిర్వహించనున్నట్లు హనుమకొండ గ్రామీణాభివద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. హ్మనుమకొండ జిల్లాకు సంబంధించిన దివ్యాంగ ఉపాధ్యాయులకు తెలంగాణ ఉపాధ్యాయుల రెగ్యు లేషన్ ఆఫ్ తెలంగాణ రూల్స్ 2023 ప్రకారం ప్రత్యేక సదరం క్యాంపు వచ్చే నెల 4 తేదీన ఎంజీఎం మెడికల్ బోర్డు వరంగల్ లో నిర్వహించడం జరుగుతుంది. కావున హనుమకొండ జిల్లాకు సంబంధించిన దివ్యాంగ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు లకు గతంలో హాజరైన సదరం సర్టిఫికేట్ వ్యాలిడిటీ పూర్తి అయిన వారికి ,ఇంతవరకు సదరన్ క్యాంపుకు హాజరు కాని వారికి లోకో మోటర్ ఆర్థో ,న్యూరో ,మెంటల్ రేటర్డ్ డేషన్ ,మెంటల్ఇల్లినిస్, ఇయరింగ్ లోపం మొదలగు కేటగిరీలకు నిర్వహించబడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరం స్లాట్ కొరకు కలెక్టర్ కార్యాలయం ఐడిసి డిఆర్డిఏ కార్యాలయం లో సంప్రదించాలని తెలిపారు.

సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి : సేవాలాల్ విద్యార్థి సేన

నవతెలంగాణ-భూపాలపల్లి

మెడికో విద్యార్థి దరవత్ ప్రీతి ఆత్మహత్యాయత్నం చేయగా మృతిచెందిందని, ఘటన కారకుడు సీనియర్ డాక్టర్ సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలంలో విలేకరులతో మాట్లాడారు. ఇది చాలా దురదష్టకరమైనటువంటి సంఘటనని విచారణ వ్యక్తం చేసారు. డాక్టర్ ధరావత్ ప్రీతీ నాయక్ సమస్యను ఒక గిరిజన లంబాడ సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యగా చూడకూడదని అన్నారు. ఉన్నత చదువులు చదివిన ఒక ఆడపిల్ల సమస్యగా చూడాలని, అన్నారు. సంఘటనలో నిష్పక్షపాతంగా అందరూ వ్యవహరించాలన్నారు. ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, తెలంగాణ మేధావులు, అన్ని కుల సంఘాల నాయకులు, ప్రతిపక్షాలు, ఉద్యోగులూ ప్రతి ఒక్కరూ మానవీయ దక్పథంతో స్పందించాలని కోరారు. తెలంగాణలో ఇంటికి దూరంగా ఉంటూ చదువుకుంటున్న ఏ ఆడపడుచు కుటుంబానికి ఇటువంటి దురదష్టకరమైన పరిస్థితులు రాకూడదంటే ప్రతి ఒక్కరు స్పందించాలని కోరారు.

ఆదివాసీ నాయక పోడ్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -మహాముత్తారం

ఆదివాసీనాయకపోడ్ సేవ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని పాత రేగులగూడెం గ్రామంలో ని జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడి సురేష్, ఉపాద్యాక్షులుగా ఒళ్ళాల శ్రీరామ్,ప్రధానకార్యదర్శి గా కొలకాని లక్ష్మణ్, కోశాధికారిగా కాలనేని లక్ష్మణ్, ప్రచారకార్యదర్శి గా కోడి చిరంజీవి, సంయూక్తకార్యదర్శి గా చీపురు బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా కోట నరేందర్. కోడి హరీష, కోడి మధునయ్య, కోడి మధుకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచారకార్యదర్శి ఇనుముల సంతోష్, మండల అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం, డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొమ్మయ్య, మండల ప్రధానకార్యదర్శి ఇనుముల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ సమ్మయ్య ఉపసర్పంచ్ కోట స్వామి, కుల పెద్దలు పాల్గొన్నారు.

మూడు కార్లు డి.... తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ సమీపంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకేసారి మూడు కార్లు ఢీ కొనగా 12 మంది ప్రయాణీకుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ చెందిన బండి తిరుపతి అనే వ్యక్తి తన విస్టా కారులో భూపాలపల్లి నుంచి కాటారం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బాంబులగడ్డ సమీపంలో ఎదురుగా వస్తున్న ఫ్యార్చునర్ వాహ నాన్ని ఢీకొట్టాడు. ఈ క్రమంలో ఫ్యార్చునర్ వాహనం పల్టీ కొట్టి వెనకాల వచ్చిన మరో ఎర్టిగా వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో విస్టా వాహనం రోడ్డు కింద చెట్లపొదల్లో కిందపడింది. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా తీవ్ర గాయాలపాలైన ఎండీ అష్టలుఎ చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. ఒక్కసారిగా వేగంగా వాహనాలు ఢీకొనడంతో విస్టా, ఎర్టిగా వాహనాలకు ఏయిర్ బ్యాగ్లు ఓపెన్ అయ్యాయి. ఫ్యార్చునర్ వాహనానికి ఎయిర్ బ్యాగ్ ఓపెన్ కాకపోవడం డ్రైవర్కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే భూపాలపల్లి ఎస్సై బండి రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితిని పరిశీలించారు. కాగా, అతి వేగం మూలంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చర్చిం చుకున్నారు. మొత్తంగా సినిమా తరహాలో ఈ ప్రమాదం చేటు చేసుకున్నప్పటికి పెను ప్రమాదం తప్పి ప్రాణహాని తప్పింది.

హాత్‌సే హాత్ జోడయాత్రను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయ

నవతెలంగాణ-రేగొండ



ఈనెల 28నన భూపాలపల్లి పట్టణంలో రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర జరగనున్నట్లు దానికి వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 28న భూపాల్ పల్లిలో రేవంత్ రెడ్డి చేపట్టబోయే జోడోయాత్ర కార్నర్ మీటింగ్‌కు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి అక్రమలపై గ్రామాల్లో ప్రజలకు గడపగడపకు చేరవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య వీరేందర్ తిరుపతి రవికుమార్ బిక్షపతి సాంబయ్య రమేష్ ఓం ప్రకాష్ శంకరయ్య, రవీందర్, సదానందం, వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నడికూడ: పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు హత్ సే హత్ జోడో యాత్రను నడికూడ మండలంలో సోమవారం రోజున ప్రజలు అందరూ విజయవంతం చేయాలని రేవంత్ రెడ్డి యాత్ర కమిటీ నడికూడ మండల చైర్మన్ చాడ కొమురా రెడ్డి కోరారు. గ్రామా లలో నేటివరకు నిరుపేద ప్రజలు గుడిసెల్లోనే జీవనం కొనసాగిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే మట్టిని అమ్ముకోవడంలో కమిషన్లు దండు కోవడంలో విలీనం అయిపోయారన్నారు. ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కులుకుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పులను ప్రజలకు వివిధ రూపాలలో బహుమతిగా ఇస్తుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపిస్తే ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని సూచించారు. గ్యాస్ సిలిండర్ 500/- రూపాయలకు కేటాయించి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫిని చేస్తామన్నారు. ఇండ్లు లేని వారికి 5లక్షలు అందచేస్తామని హామీ ఇచ్చారు. చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీ గెలిపిదాం అన్నారు. జిల్లా నాయకులు కొండేటి కొమురా రెడ్డి, పరకాల కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత-మల్లారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి మలహల్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, గ్రామా కమిటీ అధ్యక్షులు తల్లా నవీన్, గీసుగొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమాజ ఉన్నతీకరణలో భాగస్వాములం కావాలి

బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



సమాజ ఉన్నతీకరణలో మిత్రులు భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ తోటి మిత్రులను కోరాడు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ కళాశాల సమీపంలోని బాలాజీ గార్డెన్స్‌లో ఆదివారం ఎస్-ఎస్‌సీ 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆ బ్యాచ్ విద్యార్థులకు భోదించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన తోటి పూర్వ విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ మన విద్య సమాజ వికాసానికి ఎంతగానో దోహదపడాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలకు అనుగుణంగా పూర్వ విద్యార్థులంతా కలిసి ఉపాధి అవకాశాల వైపు ఆలోచన చేసి యువతకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గౌరిశెట్టి భిక్షపతి, గౌరిశెట్టి క్రిష్ణమూర్తి, పోతరాజు మల్లికార్జున్, చిదర హరిశంకర్, చిదర రమేష్, మాటేటి శ్రీనివాస్, వేదప్రకాశ్, ప్రేమ్‌సాగర్, కుమార్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏఎస్‌డబ్ల్యుఓ వేధింపులపై విచారణ జరిపించండి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-హసన్‌పర్తి



కమలాపూర్ హాస్టల్‌లో పనిచేస్తున్న ఓ మహిళా అసిస్టెంట్ కుక్కును వేదింపులకు గురిచేసిన ఏఎస్‌డబ్ల్యుఓ జిల్లా అధికారిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఏఎస్‌డబ్ల్యుఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కమలాపూర్ మండల కేంద్రంలో హాస్టల్లో పనిచేస్తున్న ఓ మహిళా అసిస్టెంట్ కుక్కును ఆరు నెలల నుండి మానసికంగా ఇబ్బంది పెడుతూ లైంగిక వేధింపులకు గురి చేస్తూ ఫోన్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏఎస్‌డబ్ల్యుఓ అధికారిపై హన్మకొండ జిల్లా సిపికి, జిల్లా కలెక్టర్‌కి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందించినప్పటికి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఏఎస్‌డబ్ల్యుఓ లక్ష్మణ్ నాయక్ తన పై అధికారి నిర్మల ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం వల్లే కీచక ఆఫీసర్‌ను కాపాడుకుంటూ వస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా పారదర్శకంగా విచారణ చేసి లక్ష్మణ్ నాయక్‌ను సస్పెండ్ చేసి, నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి జైల్లో వేయాలని, బాధిత మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు ముంజ పూర్ణచందర్, బుర్ర రాజ్ కుమార్, కుంటి పవన్ కుమార్, వేల్పుల దీప్తిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్-303 ఏరియా డిప్యూటీ గవర్నర్‌గా రాంచంద్రారెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఏరియా డిప్యూటీ గవర్నర్‌గా హసన్‌పర్తికి చెందిన హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి ని నియమితులయ్యారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఏరియా వరంగల్ క్యాబినెట్ డిప్యూటీ గవర్నర్‌గా నియమితులైన ఆయన వరంగల్ సీకేఎం కళాశాలలో ఆల్ ఇండియా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నడకతోనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. రాంచంద్రారెడ్డి నియామకం పట్ల హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వాకర్స్ రీజినల్ కోఆర్డినేటర్ దేశిని లక్ష్మీనారాయణ, రీజినల్ కౌన్సిలర్ తడక కుమారస్వామి, వరంగల్ జిల్లా గవర్నర్ చింతల సారంగపాణి, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ వాకర్స్ ఆరెల్లి వెంకటస్వామి, బరుపాటి జగదీశ్వర్, ఆకుతోట చంద్రమౌళి, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్నాం : బీజేపీ

నవ తెలంగాణ - కాటారం

శనివారం తెరాస నాయకుడు చల్ల నారాయణరెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డిఅన్నారు. ఆదివారం మండలంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నారాయణరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిజెపి నాయకులతో కలిసి మండల కేంద్రం హైవే 353 సి పై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యాలను బిఆర్ఎస్ నాయకుడు చల్ల నారాయణరెడ్డి ఉపసంహరించుకొని సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీలు కట్టిన మన ప్రాంతానికి చుక్క సాగునీరు రావడంలేదని అన్నారు. నలభై వేల ఎకరాలు బ్యాక్ వాటర్ తో పంట నష్టం జరుగుతుందన్నారు. ఎంత నష్ట పరిహారం ప్రజలకు ఇప్పించారో చెప్పాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథనిలో కాషాయం జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గోన రాజిరెడ్డి, దోమల సమ్మయ్య ,ఉడుముల వెంకటరెడ్డి, బొంతల రవి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ముద్రకోళ్ళ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదు : బీజేపీ

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని వేలేరు మండల బిజెపి అధ్యక్షులు కాట్రేవుల రాజుయాదవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రావడం జరుగుతుందని, మండలానికి ఏఏ పనులు చేశారో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేరలేదన్నారు. దళిత ముఖ్యమంత్రి , దళితులకు మూడు ఎకరాలు, ఇంటికో ఉద్యోగం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ తదితరవి ఏమయ్యాయని అన్నారు. నియోజిక వర్గానికి 100 పడకలా ఆసుపత్రి, దళితులందరికి 10 లక్షలు హామీ ఏమైందన్నారు. అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, కీర్తి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, మాలోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురి ఆర్థికసాయం

నవతెలంగాణ - కాటారం

మండలంలోని ఓడిపిలవంచ గ్రామానికి చెందిన కె రాజమణి అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల తిర్వాయి ముడి రవి మృతి చెందాడు. ఆదివారం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క తనయుడు ధనుసరి సూర్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.2016 ఆర్థిక సహాయం అందించారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ భాషబోయిన రమేష్ యాదవ్, బీరెల్లి గ్రామ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు అల్లం సాంబశివరావు, నాయకులు గౌరబోయిన బిక్షపతి, మోరే బిక్షపతి, చిరంజీవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గిదా సుదీష్ణ వెంకట్రావు పల్లి లో వీర వేణి పెద్ద రాజమ్మ అంకుషాపూర్ లో గుర్రపు లింగయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా మృతుల కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదివారం పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 23న మంత్రి కేటీఆర్ బహిరంగ సభలో శాయంపేట గ్రామానికి చెందిన ఎల్లమ్మ తొక్కిసలాటలో కాలు ఫ్యాక్చర్ కాగా ఉప సర్పంచ్ సుమన్ పరకాల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించి గండ్ర దంపతులకు తెలిపారు. ఆదివారం వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఎల్లమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శాయంపేటకు చెందిన సురేష్ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ నందం, నాయకులు మోహన్ పాల్గొన్నారు.